**ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 01.06.2024** **సమయం: 1310 గంటలు**

**ముఖ్యాంశాలు**

**1.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ రాధాకృష్ణన్ ను ఆవిర్భావ వేడుకల్లోపాల్గోవాల్సిందిగా ఆహ్వానించారు.**

**2. గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం ఇప్పటికే 1 45 కోట్ల రూపాయలు మంజూరు చేశామని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస రెడ్డి తెలిపారు.**

**3.ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.**

**4.వచ్చే వారం రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.**

TELANGANA FORMATION DAY LEAD

తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ... డీజీపీ రవిగుప్తతో కలిసి సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న ఏర్పాట్లను నిన్న పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున దశాబ్ది ఉత్సవాల కోసం ఎన్నికల సంఘం అనుమతులుతీసుకున్నామని ఆమె చెప్పారు. సుమారు 2 వేల మంది పోలీసు సిబ్బందితో ప్రభుత్వం భద్రతా

ఏర్పాట్లు చేస్తోంది. రేపు ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గన్-పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పిస్తారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే కార్యక్రమాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గోంటారు. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. రేపు సాయంత్రం ట్యాంక్ బండ్ పై ... బాణ సంచా ...... లేజర్ షో, ఫుడ్, గేమింగ్ స్టాళ్ళ తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ట్యంక్ బండ్ ను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరవుతారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు ఉంటాయి. ప్రధాన స్టేజీ పై శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు. 'జయ జయహే తెలంగాణ' పై జాతీయ జెండాలతో మార్చ్-ఫాస్ట్...... మిరుమిట్లు గొలిపే ఫైర్ వర్క్స్ ప్రదర్శన, లేజర్ షో ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో రాష్ట్రంలోని హస్త కళలలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు చేస్తారు.

--DESK

REVNTH REDDY MEET WITH GOVERNOR

-రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోరేపు జరిగే తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గోనాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ఈరోజు ఉదయం ఉప ముఖ్యమంత్రి మల్లు

భట్టి విక్రమార్కతో కలిసి రాజ్ భవన్ కు వెల్లి గవర్నర్ కు ఆహ్వాన పత్రం అందచేశారు.

--DESK

KCR KI INVITATION

-తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలకు రావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ నిన్న నందినగర్‌లోని చంద్రశేఖర రావునివాసానికి జీఏడీ అధికారులతో కలిసి వెల్లి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వాన పత్రికతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చంద్రశేఖర రావుకు రాసిన లేఖను అందజేశారు.

--DESK

ADD BRS TELANGANA UTSAVALU

భారత రాష్ఠ సమితి ఆధ్వర్యంలో 3 రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలతో కలిసి హైదరాబాద్ గన్‌పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు తో పాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గోనున్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రేపు తెలంగాణ భవన్‌లో జరిగే కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్ర శేఖర రావు పాల్గొంటారు.

--DESK

ADD BJP TELANGANA UTSAVALU

-రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను రాష్ట్రంలోని భారతీయ జనతాపార్టీ కూడా రాష్ట వ్యాప్తంగా నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని అన్ని బిజెపి జిల్లా, మండల కేంద్రంలలో మరియు అన్ని ప్రాంతాలలో జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పార్టీ రాష్ట్ర శాఖ నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సన్మానించడం..... తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన, ఆత్మ బలిదానాలు చేసుకున్న కుటుంబా లను కలవడం స్మరించుకోవడం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ లో రేపు ఉదయం 9 గంటలకు బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కె లక్ష్మణ్ జాతీయ జెండాను ఎగురవేస్తారు.

--MSL

PONGULETI ON VILLEGE PROBLEMS

గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం ఇప్పటికే 145 కోట్ల రూపాయలు మంజూరు చేశామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. ఆయన నిన్న పాలేరు నియోజక వర్గం తిరుమలాయపాలెం మండంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ....... గ్రామాల్లోని అన్ని సమస్యలు పరిష్కరిస్తానని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న ఎన్నికల కోడ్ ముగియగానే అధికారులతో మాట్లాడి ప్రతీ సమస్యను పరిష్కరించేదుకు కృషి చేస్తానని మంత్రి చెప్పారు. .

--PTC KMM

TUMMALA VARI SADASSU

-ఈ నెల 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సును నిర్వహిస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన అంతర్జాతీయ పంటల సంస్థ కు చెందిన ప్రతినిధులు నిన్న మంత్రితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశీ వరి ధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతో పాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ నుండి ప్రముఖ వరి శాస్త్రవేత్తలు ఫిలిప్పీన్స్ నుంచి వస్తున్నారని తెలిపారు.

--DESK

INTER EXAMS SET NO

-ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షల లో భాగంగా ఈ మధ్యాహ్నం జరగనున్న రెండో సంవత్సరం Public Administration పేపర్ -II, Bridge Courses Mathes పేపర్-II పరీక్షల కోసం సెట్ నంబరు -B ప్రశ్నాపత్రాన్ని అధికారులు ఎంపిక చేశారు. -------

GHMC-Counting YERPATLU

-హైదరాబాద్ జిల్లాలోని సికింద్రాబాద్, హైదరాబాద్ రెండు లోక్ సభ నియోజక వర్గాలలో ఈ నెల 4 వ తేదీన ఓట్ల లెక్కింపుకు విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ తెలియజేశారు. ఈ ఉదయం ఆయన నిజాం కళాశాల లోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. శాసనసభ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను, వికేంద్రీకృత పద్దతిలో చేపడుతున్నట్లు చెప్పారు. అయితే రిటర్నింగు అధికారులు మాత్రం పోస్టల్

బ్యాలట్ లెక్కించే కేంద్రాలలో ఉంటారనీ, సహాయ రిటర్నింగు అధికారుల పర్యవేక్షణలో ఇతర కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుందనీ పేర్కొన్నారు.

----------MSL

TS RAINS

-వచ్చే వారం రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రేపటి నుంచి కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆయా జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ జారీ చేసింది. వానలు కురిసే సమయంలో ఉరుములు, మెరుపులతోపాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు

--DESK

SUMMER HEAT LEAD

-మరో పక్క రాష్ట్రంలో పగటి పూట ఉష్ణో గ్రతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. నిన్న రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదయ్యాయి. అత్యధికంగా పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్, మంచిర్యాల జిల్లా భీమారంలో 47.1 డిగ్రీల సెల్సియస్ చొప్పున ఉష్ణో గ్రతలు నమోదయ్యాయి. కరీంనగర్ జిల్లా ముత్తారంలో 46.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయింది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట లో 46 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అయింది ఎండ తీవ్రత.... వడాగాల్పులు తో రాత్రి ఉష్ణోగ్రతలు కూడా 37.5 డిగ్రీల సెల్సియస్ దాటడంతో ప్రజలు తీవ్ర

ఇబ్బందులకు గురి అవుతున్నారు. కరీంనగర్, పెద్దపల్లి జిల్లాలో నిన్న ఒక్క రోజే వడగాల్పులకు వేరు వేరు ప్రాంతాల్లో నలుగురు మరణించారు.

--DESK

ADD KMM SUMMER

-ఖమ్మం నగరంలోనూ గత రెండు రోజులుగా ఎండ తీవ్రత 43 డిగ్రీలకుపైగా నమోదవుతోంది. దీంతో జనం బయటకు రావాలంటే భయపడుతున్నారు. నిన్న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారిపోయాయి.

--PTC KMM